



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 22 డిసెంబర్ 2025 5 పేజీలు

# నేడే నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం..





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

గ్రామాలలో నేడు నూతన సర్పంచులతో పాటు పాలకవర్గం కొలువు తీరనుంది.గత రెండేళ్లుగా సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడంతో పాటు పంచాయతీల్లో అవినీతి ఎక్కువ అయింది. దీంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురై ఎవరికి చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారులు వారి వారి శాఖలలో పని భారం కూడా ఎక్కువ ఉండడంతో గ్రామపంచాయతీలను పట్టించుకోకపోవడం. దీనికి తోడు కార్యదర్శులు మల్టీ పర్పస్ వర్కర్లపై ఆధారపడడం పని భారం కార్యదర్శులు తగ్గించుకోవడంతో మల్టీపర్పస్ వర్కర్లపై ఆధారపడడంతో కొన్ని గ్రామాలలో ప్రజలకు కార్యదర్శి తెలవకపోవడం గమనార్హం. నూతనంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచులు గ్రామపంచాయతీలలో జరిగే అవినీతికి అడ్డు కట్ట వేసి గ్రామ ప్రజలకు చేరువవుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### గాంధీ పేరు తొలగింపు
## సిద్ధాంతాలపై దాడి..
### - కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**సూర్య బాన్సువాడ రూరల్**

ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరు తొలగించ డాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజ కవర్గంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, రాష్ట్ర యువ నాయకులు, ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్క ర్ రెడ్డి ఆదేశానుసారం నిరసన చేపట్టారు.ఆదివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారి పేరు తొలగించడం సాధారణ పరి



పాలనా మార్పు కాదు. అది గాంధీ సిద్ధాంతాలపై ప్రత్యక్ష దాడి" అని తీవ్రం గా ఖండించారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిం చాలనే భావన గాంధీ ఆలో చనల నుంచే పుట్టిందని గుర్తు చేశారు.2005లో యూపీఏ ప్రభుత్వం హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (మిగతా 2లో)

## రాజీ మార్గమే రాజమార్గం
### - జడ్జి కుమారి భార్గవి..

**సూర్య బాన్సువాడ రూరల్**

జాతీయ లోక్ ఆదాలాత్‌ను పురస్కరించుకొని బాన్సువాడ కోర్టు ఆవరణలో జడ్జి కుమారి టి ఎస్ పి భార్గవి అధ్యక్షతన కక్షిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం లోక్ ఆదాలత్ బెంచ్‌ను ఏర్పాటు చేసి కేసుల పరిష్కారప్రక్రియచేపట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి కుమారి భార్గవి మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమా ర్గం" అని పేర్కొన్నారు. లోక్ ఆదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకుంటే అనవసర ఖర్చులు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుందని సూచించారు.రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించు కోవడం వల్ల ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని తెలిపారు. సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంక్ సంబంధిత కేసులు కూడా లోక్ ఆదాలత్ ద్వారా స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని కక్షిదారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో న్యాయ వాదులు ఖలీల్, మొగులయ్య, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్‌లో బీజేపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరఫున గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం చేప ట్టారు.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలంచిన్న రాజులు ముఖ్య అతిథిగా హాజరుకాగా, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భ ంగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ "దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేయడ మే గొప్ప విషయం కాగా, గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లుగా బీజేపీ కార్యకర్తలు గెలుపొంద డం మరింత గర్వకారణం" అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో సాధించిన విజయాల స్ఫూర్తితో రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటినుంచే క్షేత్రస్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజల వద్దకు తీసుకెళ్లి చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై (మిగతా 2లో)

# గాంధీ పేరు తొలగింపు సిద్ధాంతాలపై దాడి..

*(మొదటి పేజీ తరువాయి)*

తీసుకొచ్చి, దానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనే పేరు పెట్టడం వెనుక గాంధీ సిద్ధాంతాలే ఆధారమని తెలిపారు.గాంధీ పేరునుతొలగించి బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధిపొందాలని చూస్తోందని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుయథాతథంగా కొనసాగించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మొసీన్, బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ ఎంపీపీ ఎజాస్, మాజీ ఏఎంసీ చైర్మన్లు నార్ల సురేష్, నర్సింలు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వహాబ్, బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్, బోర్లం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, పర్వ రెడ్డి, బోర్లం గ్రామ సర్పంచ్ మన్నే రమేష్, రాజేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మన్నే చిన్న సాయిలు, జనార్ధన్ రెడ్డి, బోర్లం గ్రామ ఉప సర్పంచ్ చిన్నూర్ పెద్ద బసవయ్య, మాజీ కౌన్సిలర్లు నంద కిషోర్, రఫీ, నరసన్న చారి, మైనారిటీ నాయకులు అజీమ్, శాహాబ్, యువ నాయకులు సయ్యద్ గౌస్, అతిక్, మన్నన్, జలీల్, నార్ల ఉదయ్, బిట్ల గంగారం, భూపతి గతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం

*(మొదటి పేజీ తరువాయి)*

ఉందన్నారు.ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనను చూశారని, వారి మోసపూరిత హామీలను ప్రజలు ఇక నమ్మడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నాయకులు-కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి పార్టీని బలోపేతం చేస్తూ బీజేపీ జెం డానుఎగరవేయడమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు.7గురు సర్పంచులు, 6 గురు ఉప సర్పంచు లు, 29 మంది వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చీదర సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ అధ్య క్షులు కొనాల గంగారెడ్డి, మజ్జిగ శ్రీనివాస్, హనుమాన్లు యాదవ్, రమేష్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, మక్కన్న, సాయిలు, చిరంజీవి, ఉమేష్, మహేష్, పొతంగల్ సర్పంచ్ హనుమాన్లు (బజరంగ్), నెమ్లి సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన కమిటీల ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ నూతన కమిటీలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రబంధ కారిణి కమిటీ అధ్యక్షుడిగా అందే మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తాటిపాముల లింబాద్రి,ప్రధాన కార్యదర్శిగా చల్ల లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా బోడ నరేష్,కోశాధికారిగా పురం రాజ మౌళి,సభ్యులు జిల్లాల లింగారెడ్డి, గొల్లపల్లి వినోద్ గౌడ్, బండి సుధాకర్ జిల్లా కార్యాకా రిణి సభ్యులుగా గుంటుకు లక్ష్మీనారాయణ,సంచలన సమితి అధ్యక్షునిగా నందా రమేష్, ఉపాధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గజ్జల బిక్షపతి,సహాయ కార్యదర్శిగా తునికి వేణు, కోశాధి కారిగా గొల్ల రమేష్,సభ్యులు లింగాల రాజబాబు గౌడ్,పెద్దలచ్చుగారి చంద్రశేఖర్, ముచ్చర్ల శ్రీనివాస్ రెడ్డి,పబ్బ కిరణ్ కుమార్,సలహా సమితి అధ్యక్షుడిగా అతిమాముల శ్రీధర్,జెపి సిద్ధా గౌడ్,కోడి ప్యాక వెంకటేశం, బాల్యాల వెంకట నరసింహులు,తమ్మల సాయికుమార్,సరస్వతి ప్రభాకర్, విద్వత్ సమితి అధ్యక్షురాలుగావరెడ్డిగారి భారతి,తమ్మల రాజు,బొందుగుల శ్రీనివాస్, పేష్కారి గిరిధర్,బాల్యాల శ్యామ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ కు పూర్వ వైభవం తీసుకువస్తామని, పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వారు చెప్పారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం ఉపసంహరించుకోవాలి.

**- విద్యుత్ సంస్కరణ,విత్తన బిల్లులను వ్యతిరేకిస్తూ కామారెడ్డిలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

**- ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు సూర నరసయ్య**

**సూర్య కామారెడ్డి టౌన్**




గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం వల్ల రైతు.కూలీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని,నిజంగా ఉపాధి హామీ కూలీల పట్ల మోడీ ప్రభుత్వానికి ప్రేమే ఉంటే వారికి పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజుకు 6 వందల రూపాయలను రోజూ కూలీ కొలతలతో సంబంధం లేకుండా కూలీ పెంచాలని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) జిల్లా అధ్యక్షులు సూర నరసయ్య కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదివారం నాడు కామారెడ్డి లో ఏ ఐ కె ఎం ఎస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ను ఉపసంహరించుకోవాలని,విత్తన,విద్యుత్ సంస్కరణ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం లో 125 రోజులు పెంచుతున్నామనే పేరుతో,అనేక కొర్రీలు పెట్టీ కూలీలను ఉపాధి హామీ పని నుండి దూరం చేయడానికి మోడీ కుట్రలు చేస్తున్నాడని అన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో రైతులకు నష్టకరమైన విద్యుత్ సంస్కరణలను తెచ్చి కరెంట్ మోటార్లకు మీటర్ లను బిగించే ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నాడని, అంతే కాదు నూతన విత్తన చట్టాన్ని తీసుకువస్తున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న అలీ.నాయకురాలు సుజాత. తదితరులు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా అధ్యక్షుడిగా భూనేకర్ సంతోష్ కుమార్.

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా భునేకర్ సంతోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాటపూర్ సత్య నారాయణలను జిల్లా కార్య నిర్వాహక సమా వేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ ఆర్య, భాస్కరాచారి, మేక రామచంద్రం, పులగం రాఘవరెడ్డి హాజరయ్యా రు. జిల్లా బాధ్యులు రాజశేఖర్, లక్ష్మీపతి, ఆంజనేయు లు పాల్గొని నూత నంగా ఎన్నికైన నాయకులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం తపస్ సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుపాల్గొనిసమావేశాన్ని విజయవంతం చేశారు.

## భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు.

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లాలో రామారెడ్డి మండల కమిటీ %దీచీ=ఖూ% భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అద్యర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ గారు జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్ గారు జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ గారు పాల్గొనినారు ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు సంఘంలో సభ్యత్వం తీసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తేవాలని ఆ సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేస్తారని చెప్పడం జరిగింది మరియు ప్రతి కార్మికుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏకతాటి నిర్ణయాల పట్ల అసంతృప్తితో ఉన్నారని కార్మిక సంక్షేమ చట్టాలను కార్మికుల కొరకు ఎన్నో కొట్లాడి తెచ్చుకున్న చట్టాలను ఎత్తేసి నాలుగు కోట్స్ లలో తేవడం వలన కార్మికులు చాలా నష్టపోతారని మన రాష్ట్ర ప్రభుత్వం కార్మిక నాయకులతో కానీ కార్మికులతో గాని మాట్లాడకుండా సంక్షేమ ఫలాలకు గండి కొట్టే విధంగా ప్రైవేటు పరం చేయడం జరిగిందని కార్మికులు ఏకతాటి మీద వచ్చి ఈ విధానాలను వ్యతిరేకించాలని కోరడం జరిగింది రాష్ట్ర నాయకత్వం ఎప్పుడు పిలుపునిచ్చిన ప్రతి కార్మికుడు నిరసన తెలుపదానికి సిద్ధంగా ఉండాలని నిర్మాణ రంగాల్లో ఉన్న ప్రతీ కార్మికుడు లేబర్ కార్డు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో సహాయక కార్మిక అధికారి ఖమ్రుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలిపేల్లీ నారాయణ జిల్లా మూ మండల కమిటీ అధ్యక్షులు బింగీ ప్రసాద్ గారు ప్రదాన కార్యదర్శి పుసలశివ గారు ప్రసార కార్య దర్శి ఉపల్వాయి గంగాధర్ నారాయణ గారు అన్నారం రాచమల్ల శ్రీనివాస్ గారు టౌన్ ప్రెసిడెంట్ అధ్యక్షులు దేమేరవి గారు తదితది గ్రామాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని,1990-91 పదవ తరగతి పూర్వ విద్యార్థులు చెప్పారు. మండలంలోని అంతంపల్లి శివారులోని మాసుపల్లి పోచమ్మ ఆలయ సమీపంలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు తమవంతుగా సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిని కలిసిన నూతన సర్పంచులు

**సూర్య మోపాల్**


మోపాల్ మండలంలోని గిరిజన పంచాయితీల నూతన సర్పంచులు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన్ని శాలువా, పుష్ప గుచ్చలతో సత్కరించారు. కార్యక్రమం లో కాల్పోల్, భైరపూర్, అమ్రాబాద్, సర్పంచులు, ఉప సర్పంచులు రవి, సురేష్, శాంత, ప్రేమ్ సింగ్,ప్రతాప్, వసంత్, సుమన్, ప్రియాంక తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ పేరు తొలగించే కుట్ర

**సూర్య వేల్పూర్**



జాతీయ ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ యొక్క పేరును తొలగించడానికి బిజెపి పన్నాగం పన్నుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆరోపించారు. కావున దీనిని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం గాంధీ పేరును తొలగించుటకై అభ్యంతర వ్యక్తం చేస్తూ అలాగే రానురాను రిజర్వేషన్లు కూడా తొలగించే ప్రయత్నాలు చేస్తుందని ప్రజలందరూ దీనిని గమనించాలని కోరారు. ఒకవేళ జాతిపిత పేరు తొలగించినట్లయితే దేశవ్యాప్త ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌కు సన్మానం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అవస్థల సుజాత నరేందర్ లను ఆర్మూర్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రజల సంక్షేమాలను గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని తెలిపారు. సర్పంచిగా సుజాత నరేందర్ ఎన్నిక కావడం విశ్వబ్రాహ్మణ సంఘం వర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల రాజేశ్వర్, లక్ష్మణ్, శంకర్, జగదీష్ ,రాజేశ్వర్, నరేష్ ,జగన్ తదితరులు పాల్గొన్నారు.



## పదివేల రూపాయల విరాళం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధాన నిర్మాణానికి ఆడప మాధవ్ 10116 రూపాయలు విరాళంగా ఇచ్చారని అయ్యప్ప స్వాములు తెలిపారు. మాధవ్ కుఅయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బందికి శిక్షణ తరగతులతో మెరుగైన సేవలు

**- పునఃశ్చరణ తరగతులతో నాణ్యమైన అత్యావసర వైద్య సేవలు - ముగిసిన వృత్యాంతర శిక్షణ తరగతులు**

**- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోగ్రామ్ మేనేజర్ జనార్ధన్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అత్యవసర పరిస్థితుల్లో ఉన్న శతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని 108 సిబ్బందికి పునఃశ్చరణ శిక్షణ తరగతులతో మరింత నాణ్యమైన వైద్యం అందిస్తారని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ పాల్గొన్నారు. శనివారం నిజాంబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో 108 సిబ్బందికి నిర్వహిస్తున్న పునః శరణ తరగతులు శనివా రంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మారుతున్న పరిస్థి



తులను అనుగుణంగా ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పునఃశ్చరణ తరగతులతో సిబ్బంది మరింత మరువైన వైద్యం అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈఎంఆర్ఐ ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన బోధకులలో గత మూడు రోజులుగా పునఃశ్చరణ తరగతులను సిబ్బందికి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తరగతులతో అత్యవసర వైద్యరంగంలో కొత్తగా వచ్చిన మార్పులను సిబ్బంది అన్వేయించుకుంటూ ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా శతకాత్రు లను రక్షించినందుకు ఈ తరగతులు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ డిస్టిక్ ఇఎంఇ స్వరాజ్, కార్తీక్ ట్రైనర్ ప్రమోద్ కుమార్ . మహేష్108 ఈఎంటి పైలెట్లు పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యానయోగా దినోత్సవం

**సూర్య బాన్సువాడ రూరల్**



ఆయుష్ విభాగం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం బాన్స్ వాడ ప్రభుత్వ యునాని వైద్యశాల అధ్వర్యంలో యోగా గురువులు వొట్లం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాన్సువాడ ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో "ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్య క్రమం" ఆదివారం ఘనంగా నిర్వహించారు. మానసిక దుర్బలత మరియు ఒత్తిడిని అధిగమించడానికి ప్రశాం తత, చిత్త ఏకాగ్రతను సాధించడానికి "ధ్యానం" ఒక్కటే మార్గమని సూచించారు. జ్ఞాపకశక్తిని అమితంగా పెంపొందించే ధృతి శక్తి, స్మరణ శక్తి మరియు మేధాశక్తి వికాస యోగా ప్రక్రియలను అంద రూ అవలంచాలని, త్రాటకాది క్రియలతో మనస్సును ఒకే లక్ష్యంపై కేంద్ర కరింప చేస్తూ విద్యార్థులలో అద్భుతధారణా సామ ర్థ్యాన్నిపెంపొందించవచ్చునని తద్వారా ధ్యాన పద్దతు లతో మనస్సుకి అంతులేని శక్తిని అందించవచ్చునని, క్రమశిక్షణ యుత జీవన పద్దతుల ద్వారా ఆయురా రోగ్యాలు కలిగి అందరూ సుఖ సౌఖ్య ఆనందమయ జీవనాన్నికొనసాగించ వచ్చని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభారతి , ఉపాధ్యాయులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం

**సూర్య వేల్పూర్**

స్థానిక ఎన్నికలు ముగిసిన వేళ ఎంపికైన సర్పంచ్ వార్డు సభ్యుల యొక్క పాలకవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు సోమవారం జరగనుందని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు.

## జాతీయ అబాకస్ పోటీల్లో శ్రీ సాయి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**- పోటీల్లో మూడో స్థానం సాధించిన శ్రీ సాయి స్కూల్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

జాతీయ స్థాయి అబాకస్ వేదిక గణితం పోటీలు ఆదివారం కామారెడ్డి జిల్లాలో నిర్వహించగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మొహ్మద్ రఫీ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మొహ్మద్ రఫీ మాట్లాడుతూ..జాతీయ అబాకస్ వేదిక గణితం పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు మెడల్స్ సాధించారన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాల శ్రీ సాయి స్కూల్ మూడో స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.





## సీఎస్ఐ సెంటినరీ చర్చి క్యారెల్స్ విజయవంతంతో ముగింపు

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ లో 2025 క్రిస్మస్ కేరల్స్ కార్యక్రమం సిఎస్ఐ చర్చి యువత చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కేరల్స్ ద్వారా క్రిస్మస్ యొక్క నిజమైన అర్థాన్ని ప్రజలలోకి తీసుకెళ్లారు. ఈ యొక్క కేరల్స్ విజయవంతంగా నిర్వహించిన యువతను అభినందిస్తూ, ఆశీర్వదిస్తూ రెవ్. జార్జ్,రెవ్. కృపాకర్,రెవ్.ఆరన్ మరియు పాస్టరేట్ కమిటీ సభ్యులందరూ తమ హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి యువ సభ్యుడికి మా ప్రత్యేక కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలి

**- అర్బన్ ఎమ్మెల్యే**

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించి శాలువాలతో సత్కరించారు. ప్రజలకు అందు బాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మోపాల్ సర్పంచ్ రవికుమార్, వార్డ్ సభ్యులు సతీష్, సౌమ్య, కిరణ్, నాయకులు, నవీన్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రంజిత్, రాము, గోపాల్ తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటిసి

**సూర్య , నాగిరెడ్డిపేట్**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,ని మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పద్మశాలి కులస్తులు వార్డు సభ్యులుగా పోటీ చేసి గెలుపొందారు ముప్కాల్ మండల కేంద్రంలో 14 వార్డు లకు 7 గురు సభ్యులు గెలుపొంది అధిక సంఖ్యలో పాలక వర్గంలోకిఅడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం రోజు ముప్కాల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం పెద్దలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,అదేవిధంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొమ్ముల సాయవ్వను సైతం సన్మానించారు కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన సన్ వే పాఠశాల విద్యార్థిని

**సూర్య,బీర్కూర్**



రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు సన్ వే పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ తెలిపారు. ఆదివారం కామారెడ్డిలో విశ్వం ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి జోనల్ స్థాయి పోటీల్లో సన్ వే పాఠశాల విద్యార్థిని అబాకస్ సీనియర్ లెవెల్ క్యాటగిరి లో ఆకాంక్ష అనే విద్యార్థిని మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో తరలి రావాలి

**సూర్య,బీర్కూర్**



ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో తరలి రావాలని నూతనంగా ఎన్నికైనటువంటి బీర్కూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధర్మతేజ పిలుపునిచ్చారు. బాన్సువాడ నియోజకవర్గ బారాస కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారానికి హాజరై దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో 24 గంటలు అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్నటువంటి డ్రైనేజీ, నీటి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చొరవ

**- రహదారి పక్కన దట్టంగా పెరిగిన పొదల తొలగింపు**

**- ప్రమాద స్థలాల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణనే ప్రధాన లక్ష్యంగా స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని గోపాల్ పేట్ – లొంకలపల్లి, రహదారిపై ఇరువైపులా దట్టంగా పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలు కారణంగా వాహనదారులకు విజిబిలిటీ తగ్గి ప్రమాదలు జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను, ముండ్ల చెట్ల కొమ్మలను ఆదివారం ట్రాక్టర్ డోజర్ తో తొలగించి ప్రమాద స్థలాల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## అడవిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

**సూర్య,లింగంపేట్**



అడవిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని మోతే నూతన సర్పంచ్ వజీర్ సుజాత అశోక్ రావ్ అన్నారు. ఆదివారం లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు అడవిని పెంచడం వలన లాబాలు, అడవిని పెంచకపోవడవలన నష్టాలా గురించి వివరించారు. అడవికి నిప్పు పెట్టవద్దని ఫారెస్ట్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారులు లింగయ్య, చంద్రశేఖర్, కళ్యాణి,గ్రామ వీడిసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రణాళికగా అమలు చేస్తేనే సంచార జాతుల్లో వికాసం సాధ్యం

**సూర్య కామారెడ్డి టౌన్**

సామాజిక సమరసత వేదిక కామారెడ్డి మరియు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యామందిర్ లో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కన్వీనర్ ఈ క్రింది అంశాలను పక్కా ప్రణాళికగా అమలు చేస్తేనే సంచార జాతుల్లో వికాసం సాధ్యం అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత సంచార జాతుల జీవన యానం ఒడిదుడుకులతో కొనసాగుతున్నది. అంత్యోద యం అంటే బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు విరజిమ్మినప్పుడే భారత దేశం సమగ్ర అభివృద్ధిని సాధిస్తుంది.బడ్జెట్లో కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నా,ప్రభుత్వం వందలాది పథకాలు అమలు పరుస్తున్నా, రిజర్వేషన్లు రాజ్యాంగం ప్రకటించినప్పటికి ఆ ఫలాలు పొందటంలో సంచార జాతి ప్రజలు ఆమడ



దూరంలో వున్నారు. దయనీయ సామాజిక స్థితి గతులు,దుర్భర దారిద్ర్యం, నిరక్షరాశ్యత,స్థిర నివాసం లేక అలాగే సంచారం చేసినా కూడా ఆదాయం గడించలేక ఇబ్బం దులకు గురవుతున్నారు. సంచార జాతి ప్రజల బలాలు,బలహీనతలు తెలిసికొని,వారికున్న శాశ్వత సమస్యల పరిష్కారానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు తీవ్రంగా ఒక యోజనా పద్ధతిలో కృషి చేయవలసిన అవసరం వుంది.ఇలా సంచార జాతుల సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలి.ఈ సంచార జాతుల్లో అభివృద్ధి నెమ్మదిగా జరిగినప్పటికి,సహనంతో పని చేసినప్పుడే సంచారజాతుల సంక్షేమం సాధ్యమైతుందన్నారు. అనంతరం 250 సంచార జాతుల కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక గౌరవ అధ్యక్షులు తుమ్మ రామ్ చంద్రం, విభాగ్ సహ సంయోజక్ సంగన్న గారి బాల్ రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, రోటరీ క్లబ్ కామారెడ్డి అధ్యక్ష కార్యదర్శులు యాచం శంకర్, సబ్బని కృష్ణ హరి, కోశాధికారి పరుష వెంకట రమణ, జంగం ప్రశాంత్, దత్తురావు, సంగీ రాజేందర్, తాటిపాములా రాజేంద్ర ప్రసాద్, వజీర్ సుష్మ ,జంగం హేమలత, రాధ, బాలకృష్ణ, కృష్ణమూర్తి, భైరం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదు

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని,బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన పార్టీ యూత్ నాయకుడు కర్నూలు రాజు ఇటీవల వార్డు సభ్యుడిగా గెలుపొంది శశాంకును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని, ప్రజలు రెండు సంవత్సరాలలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రారంభించారని, ఇందులో భాగంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పారని, రానున్న మున్సిపల్, జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చేలా తీర్పునిచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ యూత్ నాయకులు కాంగ్రెస్ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, నాయకులు గంగల రవీందర్, గోసు రమేష్ రంజిత్ పాల్గొన్నారు.

## నేడే ప్రమాణస్వీకారం

**-గ్రామపంచాయతీ ప్రథమ పౌరునిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన సర్పంచులు**

**- కొలువుదీరనున్న నూతన పాలకవర్గం**

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇటీవల గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గంగా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు దీనితో గ్రామపంచాయతీ ప్రథమ పౌరుని గా సర్పంచు బాధ్యతలు చేపట్టనున్నారు ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో మూడు విడుదల్లో జరిగినటువంటి సర్పంచులు ఈరోజు అధికార బాధ్యతలు చేపట్టనున్నారు ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ వేదికగా మండల అధికారులతో ప్రమాణ స్వీకారం చేయనున్నారు దీనితో సర్పంచి ఎన్నికలకు గ్రామపంచాయతీ పాలకవర్గాలతో నేటితో సంపూర్ణం కానుంది.

## ఆధ్యాత్మిక సందడి

**సూర్య బాన్సువాడ రూరల్**

పట్టణంలో అయ్యప్ప స్వామి భక్తిశ్రద్ధలకు ప్రతీకగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిదుర శ్రీనివాస్, చిదుర సచిన్, చిదుర సాయికిరణ్ వారి నివాసంలో గురు స్వాములు గురు వినయ్, తాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేసి, అభిషేకాలు, హెూమాలు, మహా హారతి వంటి పూజలునిర్వహించారు. గురు స్వాములు దీక్ష ప్రాముఖ్యతను వివరిస్తూ, శ్రద్ధ, నియమం, సేవాభావం తో జీవితం సాగించాలని భక్తులకు సూచించారు. పట్టణంలోని సరస్వతి మందిర్ సమీపంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు, పురుషులు, యువత స్వామి నామస్మరణలతో, భజనలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘోషతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.పూజ అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు క్రమబద్ధం గా స్వీకరించారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపడంతో పాటు, సమాజం లో సత్సంస్కారాలు, ఐక్యతను పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.



## జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు పై కాంగ్రెస్ నిరసన

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

జాతీయ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరును తొలగించ దాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఒక సాధారణ పరిపాలన కాదని అది గాంధీ సిద్ధాంతాలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. బాన్సువాడలో డిసిసిబి మాజీ అధ్యక్షుడు పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కాలేజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్ మాజీ ఎంపీపీ ఏజాజ్, మాజీ ఏఎంసి చైర్మన్ నార్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు నూతన సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యుల

## ప్రమాణ స్వీకార మహోత్సవం

**సూర్య,లింగంపేట్**

మొన్న జరిగిన సర్పంచ్ ఎన్ని కల్లో గెలుపొందిన సర్పంచ్ లు,ఏకగ్రీవ సర్పంచ్ లు,పాలకవర్గానికి నేడు అధికారికంగా ప్రమాణస్వీకారం జరుగుతుందని ఎంపీడీఓ నరేష్ తెలిపారు. లింగంపేట్ మండలంలోని 41 గ్రామ పంచాయతి కార్యాలయల్లో ప్రమాణస్వీకార మహోత్సవం ఎలాంటి గొడవలకు తవివ్వాకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఒక్కో జీపీకి ఒక అధికారిని నియమించడం జరిగిందనారు.గ్రామంలో సమావేశం నిర్వహించి ప్రమాణస్వికారోత్సవం జర్పించాలన్నారు.

## ఐఎంఏ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడిక ల్ అసోసియేషన్ కామారెడ్డి డాక్టర్స్ 2025 2026 సంవత్సరం పురస్కరించు కొని పలు క్రీడా కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది ఈ క్రీడ కార్యక్రమంలో టెన్నిస్ క్రికెట్ చెస్ చాలా క్రీడల్లో కామారెడ్డి డాక్టర్స్ అందరూ వారి వారి కుటుంబాలతో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిస్తున్నారు ఇట్టి కార్యక్రమం జనవరి 4 వరకు జరుగుతుందని క్రీడాలో ప్రతి ఒక్కరూ రాణించాలని క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చు అని డాక్టర్స్ అందరూ తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ కామారెడ్డి ప్రెసిడెంట్ డాక్టర్ డి మల్లికార్జున రావు. సెక్రెటరీ డాక్టర్ ఎం శ్రీధర్. ట్రెజరర్ డాక్టర్ ఎం సంతోష్ కుమార్ మరియు కామారెడ్డి మహిళా డాక్టర్స్ ఇతర డాక్టర్స్ వారి కుటుంబం మరియు వారి చిన్నారులతో సహా పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నది మోసపూరిత ప్రచారం

**-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరిత ప్రచారన్ని మానుకోవాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు. ఆయన ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో మొన్న జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవాలు చేశామని చెప్పి ప్రజలను మభ్య పెట్టడం రాజకీయం కుట్ర కోసమేనని అన్నారు. గ్రామాల్లో ప్రజలు వారి యొక్క గ్రామ అభివృద్ధి కోసం,ఆలయాల నిర్మాణం కోసం అక్కడ గ్రామ అభివృద్ధికి సహకరించినటువంటి నాయకున్ని సర్పంచిగా ఎన్నుకోవడం జరిగిందని అలాంటి స్వచ్ఛందంగా గెలిచినటువంటి వారిని ఏకగ్రీవాలు చేశామని చెప్పడం ప్రజలను మోసగించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,జిల్లా నాయకుడు మహారాజుల మురళి,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అంధ్యాల ఉదయ్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజరాం బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, బిజెపి నాయకులు వడ్ల ఎల్లేశం,శివన్న గారి నవీన్ కుమార్,బొల్లు గణేష్ వార్డు సభ్యులు రాజారాం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో భారీ చోరీ

**సూర్య బోధన్**





బోధన్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి తర్వాత జరిగిన భారీ చోరీ ఘటన స్తానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రెండు బంగారు, వెండి దుకాణాలను దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. షట్టర్ల తాళాలు పగులగొట్టి, సిసికెమెరాలను పక్కకు మళ్ళించి దుకాణాల్లోకి ప్రవేశించిన దొంగలు భారీగా ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. నూతన ప్రగతి షాప్లో నాలుగు తులాల బంగారం, ఆరు కిలోల వెండి, రూ. 20 వేల నగదు, శివ గోల్డ్ షాప్లో ముప్పై తులాల బంగారం, పది కిలోల వెండి, రూ. 80 వేల నగదు దొంగిలించినట్టు యజమానులు తెలిపారు. సిసి టివి ఫుటేజ్లో మాస్కులు, గ్లౌజులతో నలుగురు దొంగలు రెండు బైకులపై వచ్చినట్టు కనిపిస్తోంది. కఠిన పెట్రోలింగ్ ఉన్నప్పటికి చోరీ జరగడం భద్రతపై సందేహాలు కలిగిస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల అరెస్టు చేసి, రాత్రి వేళలో గస్తీని పెంచాలని స్తానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 3215 కేసుల పరిష్కారం

**- క్రిమినల్ కేసులు 3,122 - సివిల్ కేసులు 11 - ఎం ఎ సి టి కేసులు 14**

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**

కామారెడ్డి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 3215 కేసులను పరిష్కరించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.హెచ్.వి.ఆర్.ఆర్ వరప్రసాద్ అన్నారు. క్రిమినల్ కేసులు 3,122, సివిల్ కేసులు 11, ఎంఎసిటీ కేసులు 14, కేసులు పరిష్కరించారు.94,25,000/- కేసులలో రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు గ్రహించాలని సూచించారు. లోక్ అదాలతో కేసులను పరిష్కరించుకోవడానికి సదావకాశం ఉంటుందన్నారు. బ్యాంకు డిపార్ట్ కేసులు సివిల్ వివాదాలు కుటుంబ సంబంధిత కేసులు వంటి వివిధ వివాదాలు ద్వారా పరిష్కరించు కోవచ్చు అన్నారు. బ్యాంకు డిఫాల్ట్ కేసుల్లో బకాయి మొత్తాన్ని చెల్లించడం అవార్డు ఇవ్వబడుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కల్పిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కరించిన కేసులపై చెల్లించిన కోర్టు ఫీజు పూర్తిగా తిరిగి చెల్లించబడుతుందన్నారు. లోకదాల తీర్పు తది తీర్పుగా పరిగణించబడుతుందన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం లభించడం వల్ల సంబంధాలు చెడిపోకుండా సమాజశాంతి కాపాడబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ లోకదాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, నాగరాణి, సీనియర్ సివిల్ జడ్జ్ డాక్టర్ సుమలత, సీనియర్ సివిల్ జెడ్ సుధాకర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, కామారెడ్డి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్, కామారెడ్డి బారాసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, అదన పై ఎస్పీ నర్సింహారెడ్డి, బ్యాంక్ అధికారులు, కక్షిదారులు, పోలీస్ అధికారులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సూపర్డెంట్ చంద్రసేన్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- ఋషితుల్య పూజలో పాల్గొన్న భక్తులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి.**

నిజామాబాద్ పట్టణంలోని స్థానిక నాల్కల్ రోడ్, అయోధ్య నగర్ రామాలయం వెనుక గల ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. రాజ్‌కుమార్ గురుస్వామి తల్లి లక్ష్మి 18వ సారిగా అయ్యప్ప స్వామి మాలాధారణ (ఋషితుల్య పూజ) చేసిన సందర్భంగా ఈ మహా పడిపూజను గురుస్వామి వినయ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మల్లారం పిట్ల కృష్ణస్వామి, నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ-:** అయ్యప్ప స్వామి భక్తి క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ, సేవాభావాన్ని అలవర్చే



మార్గమని అన్నారు. మాలాధారణ ద్వారా భక్తుల్లో సమానత్వ భావన, సహనం, ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఋషితుల్య పూజ అనేది మన సంస్కృతిలో ఉన్నతమైన ఆధ్యాత్మిక సాధనకు ప్రతీక అని, 18వ సారిగా మాలాధారణ చేసి ఈ మహా పడిపూజ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎం. సాని రవి స్వామి, గంగరత్నం స్వామి, లోల గురుస్వామి, రాజేందర్ స్వామి, వినోద్ స్వామి, ఆగమయ్య స్వామి, రాజు స్వామి, బాన్సువాడ వినయ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలాధారులు, భక్తులు హాజరై అయ్యప్ప స్వామి శరణు ఘోషతో ఆ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికమయంగా మార్చారు. ప్రత్యేక పూజలు, మహా పడిపూజ, మంగళహార తులతో కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. భక్తులు స్వామి వారి దర్శనం చేసుకొని ప్రసాద స్వీకరణ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గురుస్వాములు, నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులకు ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు.

## తగాదాలు పెట్టుకోకండి తక్షణమే లోకదాలత్ లో చిన్నచిన్న కేసులను పరిష్కరించుకోండి

**-లోకాదళత్ లో క్రిమినల్ తగాదాలు ౧57-పరిష్కారం**

**- ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు మహిళా న్యాయమూర్తి సుష్మ**

**సూర్యఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో ఆదివారం లోక్ అదాలత్ ను నిర్వహించినట్లు ఎల్లారెడ్డి మున్సిపల్ మహిళ న్యాయమూర్తి సుష్మ తెలిపారు. ఈ లోకాదలత్ లో ప్రజలకు, ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కారం జరుగుతుందని రోజు స్టేషన్ల చుట్టూ ప్రజలు తిరిగి సమయాన్ని వృధా చేసుకోకూడదని ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలో లోకాదళత్ నిర్వహిస్తున్నట్లు మున్సిఫ్ న్యాయమూర్తి తెలిపారు. ఆదివారం ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలో నిర్వహించిన లోకాదళత్ లో ఎల్లారెడ్డి కోర్టులో పరిష్కరించబడిన కేసులు
సివిల్ తగాదాలు05ు క్రిమినల్ కేసులు34ు జరిమానా =ం.2,05,200/-
పిటి కేసులు200ు జరిమానా విధించారు 1,33,000/-బ్యాంకు తగాదాలు 09 =ం.2,35,000/-సైబర్ నేరాలు04=ం.43,505/-సమన్వయంగా రాజీ పడినవి క్రిమినల్ తగాదాలు ౧57ుచెక్ బౌన్స్ కేసులు01ు
సత్యం కేసులు02ుపరిష్కరించబడినట్లు మున్సిఫ్ మహిళా న్యాయమూర్తి సుష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మెంబర్స్ గోపాలరావు పాండరి, నామ శ్రీకాంత్, నామ శ్రీనివాస్, నవీధ్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట గాంధారి మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ ఆయా మండలాల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో ఇద్దరు సర్పంచులు

**- ప్రజా సేవలో పాలుపంచుకుంటున్నారు..**

**- నాడు అన్న పటేల్ నారాయణ, నేడు తమ్ముడు పటేల్ సాయిలు, గ్రామ పంచాయతీ సర్పంచులుగా ప్రజాసేవే వారి లక్ష్యం...!**

**సూర్య ఎల్లారెడ్డి**






ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఇటీవల పటేల్ సాయిలు గెలుపొందారు. 2001 నుంచి 2005 వరకు పటేల్ నారాయణ ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్ గా (వెల్లుట్ల,వెల్లుట్ల పేట,వెంకటాపూర్) పనిచేశారు. ప్రస్తుతం పటేల్ సాయిలు సర్పంచిగా ఎన్నికయ్యారు. ఈయన అప్పటి టి ఆర్ ఎస్ పార్టీ రైతు సమన్వయ కమిటీ ప్రెసిడెంట్ గా 5 సంవత్సరాలు గా ప్రజలకు సేవలందించారు. ఆతర్వాత 2018 నుంచి 19.12.2025 వరకు వెల్లుట్ల ( వెల్లుట్ల, వెల్లుట్ల పేట, వెంకటాపూర్, అన్నాసాగర్ , అజామాబాద్, తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తాండా) సొసైటీ చైర్మన్ గా 6 సంవత్సరాలుగా కొనసాగుతూ...ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడతలో జరిగిన 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. ఈ నెల 22 న సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించడం జరుగుతోందని పటేల్ సాయిలు ఆదివారం సూర్య మేజర్ న్యూస్ తో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో వెల్లుట్ల సర్పంచిగా గెలిపించేందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు. నిబద్ధతతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా తన సర్పంచ్ పదవికి మచ్చలేకుండా విధులు నిర్వహిస్తానని, ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.

## తపస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- నూతన కమిటీని సన్మానించిన సంఘ ప్రతినిధులు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా తపస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో తపస్ సంఘ కార్యాలయం లో నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. ఉపాధ్యాయ సమస్యలపై తపస్ ప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని తపస్ రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ అన్నారు. తపస్ జిల్లా అధ్యక్షుడిగా భునేకర్ సంతోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో తప స్సు రాష్ట్ర బాధ్యులు పులగం రాఘవరెడ్డి, భాస్కరాచారి, మేక రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ బాధ్యులను సన్మానించారు.

## నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని జల్దిపల్లి,ఎల్లారం గ్రామాలలో ఆదివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం గోకుల్, దశరథ్,ఎల్లమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త

**-గొడవల కారణంతోనే**

**- పార తో దాడి**

**సూర్య రెంజల్**



మండలంలోని బోర్గం గ్రామంలో భార్యను హత్య చేసిన సంఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన మల్లు గారి రుక్మిణి (54) పై ఆమె భర్త మల్లు గారి బస్వ రెడ్డి దాడి చేసి హత్య చేసినట్లు ఎస్సై తెలిపారు. గత కొన్ని రోజుల నుండి ఇంట్లో గొడవలు జరగడంతోనే భార్య పై భర్త వ్యవసాయ పనిముట్లు అయినటువంటి పౌడర్తో తలపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆమె కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**



ఎలుకల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఆర్మూర్ స్నేహ (24) గత కొన్ని రోజులుగా మానసికంగా డిప్రెషన్ కు గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా కుటుంబ సభ్యులు నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. మృతురాలి తండ్రి గంగమల్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.